


9లో

వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 237 మంగళవారం | 26 మార్చి 2024 | పేజీలు : 09 | వెల రూ. 5

వివరాలు 2లో..



# రాష్ట్రంలో.. ఆరెంజ్ అలర్ట్

ముదురుతున్న ఎండలు

అప్రమత్తమైన ప్రభుత్వం

పర్యావరణ విధ్వంసమే కారణమంటున్న ప్రకృతి ప్రేమికులు

రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు ముదురుతున్నాయి. పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు నిప్పులు చిమ్ముతున్నాయి. ఉదయం వేళల్లో పొగ మంచు కారణంగా వాతావరణం కొంత చల్లబడినట్లు కనిపించినా గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు సాధారణ స్థాయి కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు అధికంగా రికార్డయ్యాయి. రాగల ఐదు రోజుల్లో ఇవి మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో సగటు ఉష్ణోగ్రతలు గరిష్టంగా 38నుంచి 41డిగ్రీలు నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. ఎండల తీవ్రత మరింత ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నందున వాతావరణ శాఖ రాష్ట్రంలోని 12 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నిర్మల్, నిజామాబాద్, కొమరంభీం, అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, రంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాలు ఈ జాబితాలో ఉన్నాయి. ఈ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40డిగ్రీలకు పైనే నమోదయ్యే అవకాశాలు ఉన్నట్టు తెలిపింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది. - వరంగల్ వాయిస్, వరంగల్


2లో..

# తీహార్ జైలుకు కవిత

14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్


9లో


# నేత్రపర్వంగా రథోత్సవం

పరవశించిన కొడవటంచ లక్ష్మీనారసింహుడు

భజనలు, కీర్తనల మధ్య కదిలిన స్వామివారి రథం

మొక్కులు చెల్లించుకున్న భక్తులు

రేపటితో ముగియనున్న జాతర


8లో

# నిత్య దర్శనీయస్థలం.. శ్రీ చంద్రగిరి చెన్న కేశవస్వామి ఆలయం..

పచ్చని చెట్లు... ఎత్తైన గుట్టలు ప్రత్యేక ఆకర్షణ

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

15 రోజుల పాటు ప్రత్యేక పూజలు.. వేలాదిగా తరలి రానున్న భక్తులు

# రాష్ట్రంలో.. ఆరెంజ్ అలర్ట్



**ముదురుతున్న ఎండలు**

**అప్రమత్తమైన ప్రభుత్వం**

**పర్యావరణ విధ్వంసమే కారణమంటున్న ప్రకృతి ప్రేమికులు**

**స్వీయ రక్షణే మేలంటున్న వైద్యులు**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఎండలు తీవ్ర రూపం దాల్చుతున్నాయి. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. మంచినీటి కొరత, సాగునీటి కొరత తీవ్రంగా మారింది. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేశారు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమైంది. పల్లెల్లో ఉన్న చెట్లను సైతం ఎక్కడిక్కడ నరికి వేశారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా ఉన్న చెట్లను తెగనరికేస్తున్నారు. దీంతో ఉష్ణోగ్రతలు గరిష్టంగా 37 కనిష్టంగా 24డిగ్రీలు నమోదయ్యే అవకాశాలున్నాయని, తర్వాత 48 గంటల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 38డిగ్రీలకు పెరిగే అవకాశాలు ఉన్నట్టు వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఎండ తీవ్రతల కారణంగా వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, నిర్మల్, నిజామాబాద్, కొమరంభీం, అదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, రంగారెడ్డి, పెద్దపల్లి జిల్లాల్లో ప్రభుత్వం ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్వీయ రక్షణ చర్యలు పాటించాలని ప్రభుత్వం, వైద్యులు హెచ్చరిస్తున్నారు.




### పెరుగుతున్న ఉష్ణోగ్రతలు..

తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా మూడునుంచి నాలుగు డిగ్రీలు నమోదు కావడంతోప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఎండనుంచి ఉపశమనం పొందేందుకు విరివిగా కూలర్లు, ఏసీలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది.

### గ్రీన్ ఛాలెంజ్ పేరుతో ప్రచారం..

ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టాం. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న విచక్షణ లేకుండా పోతోంది. ఇంతకాలం మొక్కలు నాటేందుకు కొందరు చేసిన ప్రయత్నాలు..కేవలం ఫొటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారిందన్న ఆరోపణలున్నాయి. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అని ప్రచారం చేసుకున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా ఎక్కడ జరగడం లేదు. ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి.

### ప్లాస్టిక్‌తో విధ్వంసం..

దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరిస్తున్నా ప్రజలు చలించడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లు పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కరోనాతో గత రెండేళ్లపాటు పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేశారు. పరిసరాలను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయించారు. వీధులను శానిటైజ్ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. సెకండ్ వేవ్ అంతకన్నా తీవ్రంగా ఉన్నా ...థర్డ్‌వేవ్ అంతంతమాత్రంగానే ముగియడంతో మళ్లీ యధాతథ స్థితికి వచ్చారు. ముందులాగా పారిశుధ్య పనులు అటకెక్కాయి. ప్రజలను వారి మానాన వారిని వదిలేశారు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడిక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ తో కాలువలన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా మారుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండిపోతున్నాయి. పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. తెలంగాణ నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు.

### పాలకులు, ప్రజలు బాధ్యులే..

పర్యావరణ విధ్వంసానికి పాలకులతో పాటు.. ప్రజలు కూడా బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది.

### జఠిలమవుతున్న తాగునీటి సమస్య..

మండే ఎండలకు తోడు తాగు నీటికి కటకట మొదలైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మంచి నీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంలో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే కరోనాలాంటి వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి. మంచి అలవాట్లను ఊరూవాడా విస్తరింప చేసుకోవాలి.

## లీకేజీలు అరికట్టండి

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**నీటి సరఫరా తీరుపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**

**వరంగల్ వాయిస్, వరంగల్ :** నీటి లీకేజీలు అరికట్టడానికి చర్యలు చేపట్టాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యాలయంలో వేసవిలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి చేపట్టాల్సిన చర్యలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ పాల్గొని తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చివరి ప్రాంతం వరకు నీటి సరఫరా జరగాలని, ట్రయల్ అండ్ ఎర్రర్ లో భాగంగా సమస్య పరిష్కరించాలని, కొత్త ప్రాంతాల్లో నీటి సరఫరాకు వాల్వ్ ల బిగింపు జరగాలన్నారు. లీకేజీలకు నీటి (ప్రెస్సర్ )ఒత్తిడితో పాటు పాత లైన్లు, వివిధ అవసరాలకోసం రోడ్ లు తవ్వడం ప్రదాన కారణంగా అధికారులు సూచించారు. నీటి సరఫరాలో అవాంతరాలు ఏర్పడితే ముందస్తుగా ప్రత్యామ్యాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని కమిషనర్ తెలిపారు. బల్దియా వ్యాప్తంగా హన్మకొండ పరిధిలో 25, వరంగల్ పరిధిలో 25 ప్రాంతాల్లోని ముఖ్య కూడళ్లలో 50 చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. డివిజన్ ల వారిగా తయారు చేసిన మైక్రో



ప్లాన్ పై కమిషనర్ సమీక్ష నిర్వహించారు. బల్దియా వ్యాప్తం గా 66 డివిజన్ లలో నీటి సరఫరా పరంగా సమస్యాత్మకంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, చేతి పంపులు, బోర్ల మరమ్మతులకు సాంకేతిక పరిజ్ఞానం ఉన్న వారిచే కొనసాగాలని, నగర వ్యాప్తంగా నీటి సరఫరా సమస్య గల ప్రాంతాలలో నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయంగా ట్రాక్టర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు బిఎల్ శ్రీనివాస రావు, రాజయ్య, సంజయ్ కుమార్, శ్రీనివాస్, డీఈలు సారంగం, రవికుమార్, రవి కిరణ్, రంగా రావు, ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## తీహార్ జైలుకు కవిత

**14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్**

**వరంగల్ వాయిస్ , వరంగల్ :** ఎంఎల్‌సీ కవిత రిమాండ్ గడువు మంగళవారం ముగియడంతో ఈడీ మరోసారి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆన్ లైన్ లో హాజరైన ఈడీ తరఫు న్యాయవాది జోయబ్ హుస్సేన్, కేసు దర్యాప్తు పురోగతిలో ఉందని, పలువురు నిందితులను ఇంకా ప్రశ్నిస్తున్నట్లు పేర్కొన్నారు. కవితను 15 రోజుల జ్యుడిషియల్ కస్టడీకి పంపాలని కోరగా కోర్టు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. మరోవైపు కవితను తీహార్ జైలుకు పంపేందుకు కోర్టు ఆదేశాలివ్వడంతో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే కుమారుడి పరీక్షల దృష్ట్యా కవిత మధ్యంతర బెయిల్ కోరగా ఆ పిటిషన్‌పై ఏప్రిల్ 1న విచారణ చేపట్టనున్నట్లు న్యాయస్థానం తెలిపింది.

### కడిగిన ముత్యంలా వస్తా..

కోర్టుకు తరలించే సమయంలో కవిత మీడియాతో మాట్లాడారు. ఈ కేసులో తాను కడిగిన ముత్యంలా బయటకు వస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఇది మనీలాండరింగ్ కేసు కాదని, పొలిటికల్ లాండరింగ్ కేసని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే తనను తాత్కాలికంగా జైలులో పెట్టవచ్చునని, తన ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీయలేరన్నారు.

# చెంగిచెర్ల ఘటనపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### బీజేపీ జిల్లా నాయకుడు మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మేడ్చల్ జిల్లాలోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో హోలీ పండగ జరుపుకుంటున్న సందర్భంలో జైశ్రీరామ్ అనే నినాదాలు చేసిన యువకులపైన ముస్లిం గూండాలు మూకుమ్మడిగా వచ్చి ఆ యువకులపై విచక్షణారహితంగా దాడి చేశారు. అడ్డు వచ్చిన చిన్న పిల్లల పైన, మహిళల పైన, వృద్ధుల పైన గర్భిణీ అయినా రూప అనే మహిళ పైన కూడ దాడి చేశారు. విశ్వ నగరం అని చెప్పుకునే హైదరాబాద్ నడిబొడ్డుననే హిందువులకు రక్షణ లేదని బీజేపీ జిల్లా నాయకుడు కుందూరు మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చశారు. హిందువులకు కనీసం మన దేవుడిని స్మరించుకునే స్వేచ్ఛ కూడా లేకుండా పోతుందన్నారు. ఇంత జరుగుతున్న ఇక్కడి ప్రభుత్వాలు మాత్రం ఏం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఒక బోనాల పండగ చేసుకున్నప్పుడు గానీ, హిందువుల పండుగలు ఏది చేసుకున్నా కూడా జై శ్రీ రామ్ నినాదాలు ఇచ్చిన మహిళలపైన కూడా చాలా అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలోనే హిందువులకు రక్షణ లేకుండా పోతుంది. ఇదొక మరో బైంసాగా మారుతుందనిపిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మన హిందువులను మనమే కాపాడుకునే సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరూ ఈ సమస్య పైన స్పందించాలన్నారు. ప్రభుత్వం బాధితులను కఠినంగా శిక్షించే వరకు పోరాటం చేయాలని కోరారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌గా మార్నేని వెంకన్న



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారంమహబూబాబాద్ ఆర్డీఓ అలివేలు ఆధ్వర్యంలో పురపాలక సంఘం వైస్ చైర్మన్ మార్నేని వెంకన్నను (బీఆర్ఎస్ పార్టీ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఒకటో వార్డు కౌన్సిలర్ వెన్నం లక్ష్మారెడ్డి కాంగ్రెస్స్ పార్టీ ప్రతిపాదించగా సుర్ణపు సోమయ్య సీపీఎం వార్డు కౌన్సిలర్ బలపరిచారు. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ 21 మంది, కాంగ్రెస్స్ పార్టీ కౌన్సిలర్స్ 09 మంది, సీపీఎం కౌన్సిలర్స్ 02, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు ఓటింగ్ లో పాల్గొని మార్నేని వెంకన్నకు అనుకూలంగా ఓటు వేశారు. సీపీఐ కౌన్సిలర్స్ బి.అజయ్ సారథి, నీరజా రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ మాజీ వైస్ చైర్మన్ ఎండీ ఫరీద్ కార్యక్రమానికి హాజరు కాలేదు. వైస్ చైర్మన్ గా మార్నేని వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



**వరంగల్ వాయిస్, ములుగు :** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన ఎంబాటి ప్రశాంత్, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇమ్మడి ఉమేష్ లు నిన్న రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయం మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించి, అంతిమయాత్రలో పాల్గొన్నారు. వారి వెంట ములుగు జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరికొండ బలరాం, కొత్త సురేందర్, జవహర్ నాయక్, మల్లేష్ పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘానికి పూర్వ వైభవం తీసుకువస్తా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** చేనేత సహకార సంఘంలో వంద మందికి జీవనోపాధి కల్పించి పూర్వ వైభవం తీసుకు వస్తానని ఎమ్మెల్యే గంటల సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, సంఘానికి రావాల్సిన బకాయిలను పాలకవర్గం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత సహకార సంఘంలో కార్మికులు తయారు చేస్తున్న పది రకాల వస్తువులను ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటానని, అదేవిధంగా సంఘానికి రావాల్సిన బకాయిలు, కార్మికుల జీవనోపాధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి తుమ్మల నాగేశ్వర దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి నిరుద్యోగ యువతను, రైతాంగాన్ని, చేనేత రంగాన్ని విస్మరించిందని ఆరోపించారు. డబుల్ రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని నిర్వాసితులకు ఎమ్మెల్యే గంట సత్యనారాయణరావు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని మాజీ ఎంపీపీ భాషని చంద్రప్రకాశ్ స్వగృహంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును ఇల్లు కోల్పోయిన వారు కలిసి తమ గోడును వినిపించారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు ఆయన సందర్భంగా కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడా విలువ ఏర్పాటు చేసిన భారీ కేకును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ కట్ చేశారు. శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం చైర్మన్ తో పాటు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండలంలో నేరేడుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ చెందిన బోసు జంపయ్య, సురేష్, సంపత్, మల్లేష్, గణేష్, ఐలయ్యలతో పాటు మరో 10 మంది గ్రామ శాఖ అధ్యక్షులు మోత్కూరు భాస్కర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, అధికార ప్రతినిధి చిందం రవి, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాశ్ రెడ్డి, నాయకులు పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, చల్ల చక్రపాణి, బాసని శాంతా రవి, కొమ్ముల భాస్కర్, మారపల్లి రవీందర్, భాషని మార్కండేయ, చింతల రైపాల్, మారేపల్లి క్రాంతి, వరదరాజు, చిరంజీవి, తడక ఈశ్వర్ గౌడ్, కుమారస్వామి, చిట్టి రెడ్డి జంగారెడ్డి, ఎండీ వలీ హైదర్, రమణయ్య, ఎంపీటీసీ గజ్జి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజులైనా నెరవేరని హామీలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలు వంద రోజులు గడిచినా ఇంకా నెరవేరాల్సినవి ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ నడికూడ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారగాని శ్రీనివాస్, నాయకులు కొక్కిరాల దేవేందర్ రావ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల కార్డుతో ప్రచారం చేసి గెలిచారని విమర్శించారు. గెలిచిన వంద రోజుల్లోనే ఇచ్చిన హామీలు నెరవేరుతాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలైన మహిళలకు రూ.2500 భరోసా, రైతులకు వడ్లకు రూ.500 బోనస్, ఆసరా పింఛన్లు 4000, వికలాంగులకు 5000 పింఛన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పెంచి ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇంకా నెరవేర్చాల్సినవి ఉన్నాయని అన్నారు. ఇల్లు లేని నిరుపేదల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచాక ఆ పథకాన్ని రద్దు చేశారని, దీంతో కొంతమంది గృహలక్ష్మి లబ్ధిదారులు ఇల్లు నిర్మాణాలు మొదలుపెట్టి లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం అమలు చేసి పేదలను ఆదుకోవాలని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని రైతులకు వెంటనే రుణమాఫీ చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మల్లక్కపేట అడ్డు మత్తడిపై నిర్లక్ష్యం

### పట్టించుకోని అధికారులు, నాయకులు



**వరంగల్ వాయిస్, పరకాల :** పరకాల మండలంలోని మల్లక్క పేట గ్రామంలో గత వర్షాకాలం సీజన్ లో వర్షాలు అధికంగా కురవడం వలన చెరువు కట్టలు, మత్తడికట్టలు తెగి రైతుల పంట పొలాలల్లో మట్టిలేకుండా కొట్టుకుపోవడం వలన తమ పొలాలు సాగుకు అనుకూలంగా లేకపోవడం ఇసుకలతో సహా మాకు అడ్డంగా ఉన్న మత్తడి పూర్తిగా నీటి ఉధృతికి తెగిపోయి పొలాలలో రాళ్లు, మట్టి మెరువలు పెట్టి మాభూమి పూర్తిగా ధ్వంసమైందని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. మా భూమి మరల సాగు చేయడానికి మాదగ్గర లో అడ్డంగాఉన్న మత్తడిని మరలా నిర్మించి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు. చెరువు కట్ట గండ్లు పూడ్చుతున్నారు గాని మా పొలాలకు అడ్డంగా ఉన్న మత్తడిని అటు అధికారులు ఇటు గానీ, నాయకులు గానీ పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# నేత కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాష్ట్రంలోని నేత కార్మికులకు చేనేత మిత్ర అమలు చేయాలని మంగళవారం తెలంగాణ చేనేత జౌళి శాఖ కమిషనర్ హైదరాబాద్ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వంగర సాంబయ్య మెమోరాండం అందజేశారు. తెలంగాణలో అధిక జనాభా కలిగిన బీసీ వర్గంలో కటిక పేదరికం అనుభవిస్తున్న కులస్తులైన పద్మశాలీలకు రేక్కాడితే గాని డొక్కాడని పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన ఉపాధి లేక ఎన్నో కుటుంబాలు రాష్ట్రంలో ఆత్మహత్య చేసుకున్న కులం ఏదైనా ఉందంటే అది పద్మశాలీలే అని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం ఇప్పటివరకు ఉపయోగపడే పథకాలు ఏమి తీసుకురాలేదన్నారు. అగ్గిపెట్టెలో ఇమిడి చీరలు నేసి ప్రపంచానికి చేనేత కళాబైవాన్ని చాటి చెప్పిన ఘనత మన నేతన్నలదని అన్నారు. చేనేత రంగంలో అంతటి ఖ్యాతి గడించిన వాళ్లు నేడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. నేసిన బట్టలకు గిట్టుబాటు లేక బ్రతుకు చిరిగిన వస్త్రమైందని నేటికీ వలస కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఎలాంటి స్థిరాచర ఆస్తులు లేని సంచార జీవులుగా మారారని తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత మిత్ర ద్వారా ప్రతి చేనేత కార్మికుడికి 2000 రూపాయలు, సహాయకుడికి 500 రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ చేసే వారని, ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి వారి ఖాతాల్లో జమ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత మిత్ర కొనసాగించాలని కోరారు. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, చేనేత కార్మికులకు చేతినిండా పని కల్పించాలని, కార్మికులు తయారుచేసిన బట్టలను వెంటనే టెస్కోవారు ఖరీదు చేసేలా చర్యలు, తదితరల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు.



# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

## రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



**వరంగల్ వాయిస్, గోవిందరావుపేట :** మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలని మంత్రి సీతక్క కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ములుగు నియోజక వర్గంలోని గోవిందా రావు పేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల మండల విస్తృత స్థాయి సమావేశానికి రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి, మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో తెలంగాణ ప్రజల ఆస్తులును దోచుకున్న బీఆర్ఎస్, బీజేపీలకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిన్న మొన్నటి నుంచి కొంత మంది దుర్మార్గులు నాపైన ప్రచార మాధ్యమంలో, సోషల్ మీడియాలో కావాలని చెడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నేను ప్రజల మనిషినని, ప్రజల కష్ట సుఖాల్లో ఉన్న వ్యక్తినని అన్నారు. తనపై తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులకు కాలమే సమాధానం చెబుతుందని పేర్కొన్నారు. ప్రజల అండ దండలు ఉన్నంత వరకు నన్ను ఎవ్వరూ ఏమి చేయలేరని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన మాట ప్రకారం 200 యూనిట్ల ఉచిత కరెంట్, మహిళలుకు రూ. 500 గ్యాస్, రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దైవ సన్నిధిలో ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని చెప్పారు. నియోజక వర్గానికి 3500 ఇల్లు మంజూరు చేశామన్నారు. ఇచ్చిన మాట నిలపెట్టుకోవడానికి ఇందిరమ్మ రాజ్యం లో ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేశామని, మాది ప్రజా ప్రభుత్వం..ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్ ని గెలిపించాలని సీతక్క పిలుపునిచ్చారు.

## భరత నాట్యంలో రాణిస్తున్న అలకనంద



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి సాంస్కృతిక నృత్య పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం అన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన బానోత్ రాజ్ కుమార్ దివ్య దంపతుల కూతురు బానోత్ అలకనంద రాథోడ్ భరత నాట్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసి ముఖ్య అతిథి పద్మశ్రీ అవార్డు గ్రహిత దైవాంశ శర్మ, ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్, సినీ ప్రముఖులు అలకనంద రాథోడ్ ను అభినందించడంతో పాటు సత్కారం చేసి పాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ అంతరించిపోతున్న భరత నాట్యాన్నిచదువుతో పాటు నాట్య ప్రదర్శన కళను ఎంచుకోవడం ఎంతో సంతోషం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. భరత నాట్యంలో విశేష ప్రతిభ కనబరుస్తున్న అలకనంద రాథోడ్రి కు పలువురు గిరిజన, లంబాడీ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. తన ప్రతిభతో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.




## పలువురిని పరామర్శించిన దుద్దిళ్ల శ్రీనుబాబు



**వరంగల్ వాయిస్ష కాటారం :** రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహోదరుడు, దుద్దిళ్ల శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు మంగళవారం కాటారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో పలువురిని పరామర్శించారు. కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు చీటూరి మహేష్ గౌడ్ కుమారుడు శ్రీమాన్ష్ గౌడ్ ను ఆశీర్వదించి, మొదటి జన్మదిన వేడుకల్లో శ్రీను బాబు పాల్గొని పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలియజేశారు. కాటారం మండలంలోని శంకరంపల్లి గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొనగిరి శ్రీకాంత్ కుమారుని బారసాల కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. గారెపల్లిలో తోట సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను, గంట సమత మృతిచెందగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. బయ్యారంలో రాంభాయ్ మృతిచెందగా వారి కుటుంబాన్ని దుద్దిళ్ళ శ్రీను బాబు పరామర్శించారు. ఆయన వెంట కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, డివిజన్ యూత్ అధ్యక్షుడు ఎర్రవెల్లి విలాసరావు, మండల యూత్ అధ్యక్షుడు చీమల సందీప్, ఓబీసీ సెల్ అధ్యక్షులు కొట్టే ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ చేయూత



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ ఆటో డ్రైవర్ కొట్టే అశోక్ చనిపోవడం వలన అతడి తల్లికి యూనియన్ తరపున మంగళవారం రూ.30 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వేల్పుల సాంబమూర్తి, ఉపాధ్యక్షుడు బోళ్ల సునీల్, కోశాధికారి రాసమల్ల సురేష్, జి .సత్యం, వి.వెంకట్, ఏ.లక్ష్మణ్, వి.ప్రతాప్, ఆటో డ్రైవర్స్ పాల్గొన్నారు

## వృద్ధుల రక్షణకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో నూతనంగా విధుల్లో చేరిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి నందిరాం, మట్టెవాడ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ గోపి, ఇంతజార్ గంజ్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ శివ కుమార్, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ మల్లయ్యలకు శాలువాతో సత్కరించి బొకేలు అందజేశారు. నూతనంగా చేరిన పోలీస్ ఆఫీసర్స్ కు అసోసియేషన్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు మాట్లాడుతూ కుటుంబ సమస్యలతో వచ్చే వృద్ధుల పోషణ నిమిత్తం వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి, ఇంతకు ముందే పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన సీనియర్ సిటిజన్ మిత్ర సలహా కమిటీ సేవలను వినియోగించుకొని, కుటుంబ సభ్యులకు సరైన కౌన్సిలింగ్ ఇచ్చేటట్లు చూడాలని విన్నవించారు. అంతేకాకుండా వృద్ధులకు వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు నివారించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ లో హెల్ప్ డెస్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వృద్ధులకు అందించిన తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షుడు కొన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్ సదానందం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం సంజీవరావు, కమిటీ సభ్యులు, మూడు పోలీస్ స్టేషన్ల సీనియర్ సిటిజన్స్ మిత్ర సలహా కమిటీ సభ్యులు రాజేంద్రప్రసాద్, ఎన్ సంజీవరావు రిటైర్డ్ ఎస్ఐ, మంచాల కమల, గుర్రపు నరసింహ రాములు, వనజ, సూర్యనారాయణ, డి.రాజమౌళి, రామచందర్ రిటైర్డ్ ఎస్సై పాల్గొన్నారు.

## గ్రూప్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్ -1,2,3, 4, ఇతర పోటీ పరీక్షలకు మూడు నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్సీ అభివృద్ధి అధికారి తుల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను 78 మంది అభ్యర్థులకు రెసిడెన్సియల్ పద్దతిలో శిక్షణ ఇవ్వనున్నారని, ఏదైనా డిగ్రీ ఉతీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రం నుంచి గ్రూప్స్ కోచింగ్ రెసిడెన్సియల్ పద్దతిలో ఇవ్వబడుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి సంక్షేమ భవన్ లో గల ములుగుక షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారికి సర్టిఫికెట్లు కులం, ఆదాయం, ఎస్సెస్సీ, ఇంటర్, డిగ్రీ, ఆధార్ కార్డు, జిరాక్స్, ఫొటోతో కార్యాలయంలో ఈ నెల 27, 28 లలో సమర్పించవలసిందిగా పేర్కొన్నారు. కాబట్టి, ఈ సదావకాశాన్ని ఉపయోగించుకొగలరని, గతంలో శిక్షణ తీసుకున్నవారు అనర్హులుగా ప్రకటించబడునని తెలిపారు.

## బాధిత కుటుంబానికి పుట్ట మధు పరామర్శ



**వరంగల్ వాయిస్, కాటారం :** మండల కేంద్రం గారెపల్లిలో తోట సమ్మయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట యూత్ నాయకులు చీమల వంశీ, బాపు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన కడియం కావ్య




**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును మంగళవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు పుష్ప గుచ్ఛం అందజేసి తనపై నమ్మకంతో వరంగల్ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ డాక్టర్ కడియం కావ్యను ఆశీర్వదించారు.

# ఎండ తీవ్రతకు జాగ్రతలు పాటిద్దాం



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రాష్ట్రంలో, జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్నందున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం కలదని, ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.బి. కళావతి బాయి తెలిపారు. వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్లే అన్ని లక్షణాలు గానీ, లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలన్నారు. సత్వర చర్యల కోసం 108 అత్యవసర సేవలను సంప్రదించాలని చెప్పారు. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు. వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదన్నారు. తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలని, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని, నీరు, ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలన్నారు. మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును, ఓఆర్ఎస్ ను తాగాలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు ఉంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటల లోపు, సాయంత్రం 4 తదుపరి పనిచేసుకొవాలని, మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయతీలలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని కాబట్టి, అవసరం ఉన్నవారు ఉపయోగించుకోవాలని సూచించారు. జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధులపై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు.

# కేఎంసీలో బ్రెయిన్ ట్యూమర్ తొలగింపు

## మొదటిసారిగా అరుదైన శస్త్ర చికిత్స



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాకతీయ మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరో సర్జరీ విభాగంలో మొట్టమొదటిసారిగా బ్రెయిన్ ట్యూమర్ చికిత్స చేయడం జరిగింది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన బుర్ర స్వరూప ఈ నెల 11న న్యూరో సర్జరీ విభాగంలో అడ్మిట్ అయ్యారు. ఆమెకు బ్రెయిన్ లో ట్యూమర్ పెరగడంతో ఆమెకు తీవ్రమైనటువంటి తలనొప్పి, తల నుంచి కాళ్ళ వరకు తీవ్రమైనటువంటి నరాల బాధ, పిట్స్ తో బాధపడుతుంటే ఆమె హాస్పిటల్ కు రావడం జరిగింది. ఆమెకు ఈ నెల 18న వైద్యులు శస్ర చికిత్స చేశారు. హాస్పిటల్ లోని న్యూరో సర్జరీ విభాగం హెచ్ ఓడీ డాక్టర్ మహమ్మద్ సికిందర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సచిన్, వీరేష్, అనస్తీసియా డాక్టర్లు డాక్టర్ మురళి, చంద్రశేఖర్, పీజీ డాక్టర్ కిరణ్ ఆధ్వర్యంలో ఈ శస్త్ర చికిత్స చేశారు. దీనికి రూ. 5 నుంచి 6లక్షల వరకు ఖర్చు ఉంటుంది. ఆపరేషన్ కు దాదాపు 2 గంటలు సమయం పట్టింది. ఈ శస్త్ర చికిత్స విజయవంతం కావడంతో ఎంజీఎం సూపర్ డెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్, కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మోహన్ దాస్ లు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రశేఖర్, నర్సింగ్ ఆఫీసర్ లు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీతారాం నాయక్ వాహనం తనిఖీ చేసిన పోలీసులు



**వరంగల్ వాయిస్, ములుగు :** మహబూబాబాద్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ వాహనాన్ని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేంద్రలం రామంజపుర్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు తనిఖీ చేశారు. అభ్యర్థి సీతారం నాయక్ వాహనం దిగి పోలీసులకు సహకరించారు.

# రక్తదానం సామాజిక బాధ్యత



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ, హనుమకొండ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి కాకతీయ యూనివర్సిటీ ఉపకులపతి తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉపకులపతి తాటికొండ రమేష్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ఒక సామాజిక సేవా కార్యక్రమంగా భావించి రక్తదానానికి యువతీ యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి తలసేమియా బాధితులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డా. యస్: జ్యోతి మాట్లాడుతూ రక్తదానంతో ఆపదలో ఉన్నవారికి పునర్జన్మ ఇవ్వొచ్చన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడేందుకు తమ రక్తాన్ని దానం చేయడం గొప్ప విషయం అన్నారు. పాలకవర్గం మాట్లాడుతూ తలసేమియా పేషెంట్లకు అనునిత్యం చాలా రక్తం అవసరమని వారికోసం విద్యార్థులు రక్తదాన చేయడం అభినందనీయం అని పేర్కొంటూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం కర్తవ్యంగా భావించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కు పాలకవర్గం తరపున కృత్ఞతలు తెలిపారు. వేసవి కాలంలో రక్తం కొరత లేకుండా రక్తదాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ పూర్వ విద్యార్థులుగా ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనడం గొప్పగా ఉందని తెలిపారు. ఈ రక్త దాన శిబిరం కార్యక్రమంలో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు డాక్టర్ మాగంటి శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, బిళ్ల రమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్స్ డా. శ్రీదేవి, డా. కనుకయ్య, డా. చందూలాల్, డా.ఈసం నారాయణ, డా.శ్రీనివాస్, లైఫ్ మెంబెర్ డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ శేషు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ



**వరంగల్ వాయిస్ , ములుగు :** వేసవి కాలంలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. శ్రీజ అధికారులకు చూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో తాగునీటి పై సమీక్ష సమావేశాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీజ మాట్లాడుతూ వేసవికాలంలో గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల వారీగా జనాభా, నీటి నిల్వ సామర్థ్యం, మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఫిల్లింగ్, హ్యాండ్ పంప్స్, వాటి పనితీరు గురించి అధికారులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. నిరుపయోగంగా ఉన్న హ్యాండ్ పంప్స్ ను మరమ్మత్తులు చేసి వెంటనే ఉపయోగంలోకి తేవాలని సూచించారు. వేసవికాలంలో తాగునీటి విషయంలో అధికారులు వాటర్ రిజిస్టర్ ను నిర్వహించాలని, గ్రామంలో నూతనంగా మంజూరైన పనులు మరమ్మతులు చేసిన పనుల వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. నీటి ఎద్దడి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాలలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని, రాబోయే మూడు నెలలలో గ్రామాలలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీరు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ కుమార్, ఎస్పీడీసీఎల్ డీఈ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ మల్లేశం, మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** షుగర్ వ్యాధితో శరీరంలోని అన్ని అవయవాలు మెల్లగా దెబ్బతింటాయని, షుగర్ వ్యాధి నియంత్రణలో ఉండేటట్లు చూసుకోవాలని సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతి రెడ్డి అన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లతో, (జంక్ ఫుడ్), సరైన వ్యాయామం లేకపోవటం వలన, షుగర్ వ్యాధిన పడే వారి సంఖ్య పెరుగుతుందన్నారు. కాబట్టి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. షుగర్ టెస్ట్ రెగ్యులర్ గా చేయించుకోవాలని సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ కాసర్ల తిరుపతి రెడ్డి, మెడికల్ డైరెక్టర్, ప్రముఖ దయాబెటిస్ స్పెషలిస్ట్, సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ సూచించారు. వరంగల్ అండర్ బ్రిడ్జి జంక్షన్ లోని వెంకటేశ్వర ఐరన్ %డ% సిమెంట్ షాప్ వద్ద మంగళవారం నిర్వహించిన ఉచిత దయాబెటిక్ (మధుమేహ ) స్క్రీనింగ్ క్యాంపు విజయవంతంగా జరిగింది. సంరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో వరంగల్ లో 21 చోట్ల వేరువేరు తేదీలలో "ఉచిత దయాబెటిక్ (మధుమేహ ) స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది, రవి కిరణ్, సృజన్, మహేష్, రాజ్ కుమార్, మహేష్, సుమలత, సారిక, రమాదేవి, స్వర్ణలత తదితరులు పాల్గొని వైద్య శిబిరంలో సేవలందించారు. ఈ క్యాంప్ లో 124 మందికి(స్త్రీ ,పురుషులకు ) ఉచితంగా రక్త పరీక్షలు, వైద్య సేవలందించారు. అందులో 61మందికి మధుమేహం, రక్తపోటును (క్రొత్తవి %డ% పాతవి )గుర్తించారు.

# దివ్యాంగులను ప్రోత్సహించిన బన్న అయిలయ్య



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వడ్డేపల్లిలోని విజయపాల్ కాలనీలో ఆచార్య బన్న అయిలయ్యను ఆయన స్వగృహంలో మంగళవారం ఉద్యోగ ఉపాధ్యాయ సంఘ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఇటీవల ఆచార్య బన్న అయిలయ్య ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ప్రధానాచార్యులుగా పదవీ విరమణ పొందిన సందర్భంగా సంఘం తరుపున వారికి శాలువా, మెమంటో అందించి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు బిల్ల మహేందర్ మాట్లాడుతూ ఆచార్య బన్న అయిలయ్య దివ్యాంగులపై ఎనలేని ప్రేమ చూపుతారని, దివ్యాంగులైన పరిశోధన విద్యార్థులను చాలా ప్రోత్సహించి ఎందరినో డాక్టరేట్ చేసిన ఘనత వారిదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శి సున్న నరసమ్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కడుదుల సోమన్న, కార్యదర్శులు స్వరూప, మల్లికార్జున్ , చారి, దామోదర్, నట్య తదితరులు పాల్గొన్నారు.

# పరకాల బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గ పరిధిలోని సంగెం మండలం, పరకాల పట్టణం నుంచి బీఆర్ఎస్ నేతలు భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీకి బిగ్ షాకిచ్చారు. మంగళవారం హనుమకొండ భవాని నగర్ లోని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో సంగెం మండలం, పరకాల పట్టణ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సంగెం మండలం నుంచి ఎంపీపీ కందగట్ల కళావతి, రైతు బంధు మండల అధ్యక్షుడు కందగట్ల నరహరి, సంగెం ఎంపీటీసీలు మెట్టుపల్లి మల్లయ్య, నల్లబెల్లి ఎంపీటీసీ కట్ల సుమలత, కుంటపల్లి మాజీ సర్పంచ్ కావటి వెంకటయ్య, తిమ్మాపురం మాజీ సర్పంచ్ మాధినేని రాంరెడ్డి, గవిచర్ల మాజీ సర్పంచ్ పతిపాక రమేశ్, మాజీ వైస్ ఎంపీపీ కాగితాల జయలక్ష్మి జగన్నాథ చారి, సంగెం మాజీ సర్పంచ్ రాయపురం మల్లికాంబ-ఎల్లయ్య, కుంటపల్లి మాజీ సర్పంచ్ రౌతు నాగయ్య, సంగెం పీఏసీఎస్ డైరెక్టర్ గోపతిరాజు, గొల్లపల్లి గ్రామ సీనియర్ నాయకులు కన్నెబోయిన రాజు యాదవ్, మొండ్రాయి గ్రామ సీనియర్ నాయకులు గుర్రం సాంబయ్య, కాపుల కనపర్తి గ్రామ సీనియర్ నాయకులు ఆరూరి రమేశ్ తో పాటు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, ఆ పార్టీ నేతలు సుమారు 500 మంది బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే పరకాల పట్టణం నుంచి మాజీ పీఏసీఎస్ బండి శ్రీధర్, మాజీ కౌన్సిలర్ బండారి కృష్ణతోపాటు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతితో పాటు ఆయా మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా సుస్మిత పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ చౌరస్తాలో మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు కొండా సుస్మిత పటేల్ జన్మదినం సందర్భంగా 19వ డివిజన్ అధ్యక్షుడు దాసరి రాజేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు నల్గొండ రమేష్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. నల్గొండ రమేష్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతి కోసం కొండా దంపతులు కృషి చేస్తున్నారని, వారి కుమార్తె కొండా సుష్మిత పటేల్ కూడా రాజకీయాలలో రాష్ట్రస్థాయిలో ఉన్నంత పదవులు అధిష్ఠించాలని, ప్రజలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కూచన రవీందర్, సిలువేరు శ్రీనివాస్, అంబి సాంబరాజు, మహిళా నాయకురాలు సప్న, నారగోని పుష్ప, సందీప్, జంగం ప్రభాకర్, తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీకేఎం ఆస్పత్రికి కూలర్ల బహూకరణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** మంత్రి కొండా సురేఖ-మురళీధర్ రావు కుమార్తె కొండా సుస్మిత పటేల్ జన్మదినం సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రిలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నాలుగు జంబో కూలర్స్, అనేక రకాల పండ్లను బాలింతలకు పెద్ద ఎత్తున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గోపాల నవీన్ రాజ్ మాట్లాడుతూ నేను కొండా సుస్మిత పటేల్ కు ఫోన్ చేయగా చలించిన సుస్మిత పటేల్ వెంటనే జంబో కూలర్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. తన జన్మదినం సందర్భంగా సుస్మిత పటేల్ సీకేఎం ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన పేషెంట్లకు నాలుగు జంబో కూలర్స్ బహుకరించారని అన్నారు. పేషెంట్లు ఆసుపత్రి సూపర్ డెంట్, ఏవో, అధికారులు, హాస్పిటల్ సిబ్బంది సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కార్పొరేటర్లు చింతాకుల అనిల్, గుండేటి నరేంద్ర కుమార్, వాస్కుల బాబు, కార్పొరేటర్ జారతి, కూరగాయల మార్కెట్ అధ్యక్షురాలు భారతి శ్రీనివాస్, గోరంటాల రాజు, భాషాపాక సదానందం, ఐలోని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### ఎర్రగట్టు జాతరలో మహా అన్నదానం



**వరంగల్ వాయిస్, హసన్‌పర్తి :** హసన్‌పర్తి మండలం అంబాల రోడ్డు ఎర్రగట్టుగుట్ట కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని అర్చకులు వేదాంతం పార్థసారథి, ఆరుట్ల శ్రీనివాస చార్యులు వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం ఎర్రగట్టు వెంకన్న జాతరకు భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు, ఉత్సవ కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఐదు రోజుల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రతి సంవత్సరం దాతల సహకారంతో విశ్వేక్సన సేవా సమితి సభ్యులు పావుశెట్టి వెంకటేశం, శీలం పృథ్వీరాజ్, కందుకూరి కృష్ణమూర్తి, సట్కూరి సంతోష్, పావుశెట్టి సాంబయ్య ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు, మంగళవారం ఈవో కిషన్ రావు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ వెంకటస్వామి అన్నదాన కార్యక్రమన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు వేల్పుల సదానందం, పెద్దమ్మ సురేష్, మూల నరోత్తం రెడ్డి, అల్లం సాయి చరణ్ పటేల్, పెనుగుల అశోక్ కుమార్, సంఘాల ప్రశాంత్ కుమార్, చల్లా సుమంత్ యాదవ్, కటికం శ్రీనాథ్ గౌడ్, కనపర్తి రాజు, జన్ను శైలజ, వింజమూరి రమణ పాల్గొన్నారు.



## నామినేటెడ్ పదవుల్లో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి

### జాతీయ కోఆర్డినేటర్‌కు విజ్జగిరి సమ్మయ్య వినతి



**వరంగల్ వాయిస్, కాటారం :** జాతీయ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల నామినేటెడ్ పోస్టుల నియామకాలలో బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ బీసీ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజ్జగిరి సమ్మయ్య కోరారు. మంగళవారం జాతీయ కాంగ్రెస్ పార్టీ నేషనల్ కోఆర్డినేటర్, ఓబీసీ, టీపీసీసీ అధికార ప్రతినిధి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి, తెలంగాణ బీసీ ముద్దుబిడ్డ ఉద్యమ నాయకుడు కత్తి వెంకటస్వామి గౌడ్ తొలిసారి భూపాలపల్లి జిల్లాకు పర్యటనకు వచ్చినందున వారిని మర్యాదపూర్వంగా భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య నాయి బీసీల సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో బీసీ కుల గణన ప్రక్రియ వెంటనే మొదలు పెట్టాలని కోరారు. ప్రభుత్వం స్థానిక సంస్థ ఎలక్షన్ లో 42శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బీసీ కులాల కార్పొరేషన్ లో ఏర్పాటు, పాలక వర్గాలను నియమించాలని సూచించారు. ప్రతి కార్పొరేషన్ కు ప్రతి సంవత్సరం వెయ్యి కోట్లు కేటాయించాలని, ప్రభుత్వం ఇచ్చే నామినేట్ పోస్టులలో బడుగు బలహీనవర్గాల బీసీలను గుర్తించి ఎంపిక చేయాలని విన్నవించారు. ఎమ్మెల్యేగా అవకాశం లేని కులాలకు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభకు ఎంపిక చేయాలని కోరారు. బడుగు, బలహీన వర్గాల, బీసీల సమస్యలు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ మేరకు జాతీయ బీసీల కోఆర్డినేటర్ వెంకట స్వామి సానుకూలంగా స్పందించి బీసీల అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని హామీఇచ్చారని సమ్మయ్య తెలిపారు.

## వృద్ధాశ్రమంలో కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, పోచమ్మ మైదాన్ :** గ్రేటర్ వరంగల్ మహానగరంలోని స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేణం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు దంపతుల కుమార్తె కొండా సుష్మిత పటేల్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని సుమారు 80 మంది వృద్ధులకు, ఆశ్రమ సిబ్బందికి నూతన వస్త్రాలను అందజేశారు. అనంతరం వారితో కేక్ కట్టింగ్ చేయించడంతో పాటు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోడిశాల వరుణ్ గౌడ్, గోడిశాల సాయిరాం గౌడ్, గోడిశాల వెంకట్ గౌడ్, గావణి ప్రవీణ్ గౌడ్, నల్లెల వరుణ్ పటెల్, మహిళా సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ కేసులో ఒకరికి జైలు




**వరంగల్ వాయిస్, మరిపెడ :** అక్రమంగా భూమి అక్రమించిన కేసులో ఒకరికి జైలు శిక్ష జరిమానాను జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత విధించారని మరిపెడ ఎస్సై తహేర్ బాబా మంగళవారం తెలిపారు. 2014 సంవత్సరంలో మరిపెడ బంగ్లాకు చెందిన బండి వేణు సర్వేనెంబర్ 469 లో 150 గజాల భూమి ఇంటి నిర్మాణం చేస్తూ ఉండగా మాచర్ల ఎలమంచమ్మ అను ఆమె అడ్డుకోగా బండి వేణు 2014 మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై ఆర్.వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణ అనంతరం కోర్టులో చార్జిసీటు దాఖలు చేశారు. సాక్షాదారులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్ ఆనంద్ కేసును వాదించారు. పూర్వా పరాలను పరిశీలించిన జడ్జి మట్ట సరిత, నాచెర్ల ఎలమంచమ్మకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు కానిస్టేబుల్ రామ్ నారాయణను తొర్రూర్ డీఎస్పీ సురేష్, సీఐ హతిరామ్, ఎస్సై తహేర్ బాబాలు అభినందించారు.

# దూసుకుపోతున్న శ్రీలీల

తెలుగునాట వరుస చిత్రాలతో దూసుకుపోతోంది కథానాయిక శ్రీలీల. తాజాగా చైన్నైలో ఓ కళాశాల వార్షికోత్సవానికి హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీల గెస్ట్‌గా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

టాలీవుడ్‌లో అగ్రభాగాన దూసుకుపోతున్న కథానాయిక శ్రీలీల. పూజా హెగ్డే, రష్మిక మందన్నా వంటి వారిని వెనక్కి నెట్టి తెలుగు నాట వరుస చిత్రాలతో దూసుకుపోతూ హయ్యేస్ట్ పేయిడ్ కథానాయికగా పేరు సంపాదించింది. సంక్రాతికి విడుదలైన గుంటూరు కారం సినిమాలో చివరి సారిగా కనిపించిన శ్రీలీల ప్రస్తుతం ఒక్క పవన్ కల్యాణ్‌తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో మాత్రమే నటిస్తోంది. తన డాక్టర్ కోర్స్ ÷నైల్ స్టేజస్‌లో ఉండడంతో సినిమాలకు కాస్త విరామం ప్రకటించింది. అడపాదడపా ఈ మధ్య ఎక్కువగా పైవేట్ కార్యక్రమాలలో మాత్రమే కనిపోస్తోన్న ఈ ముద్దుగుమ్మ చాలా జ్యువెలరీ , బట్టల షాప్ లకు అంబాసిడర్‌గా సైన్ చేసింది. ప్రకనటల్లోనూ తానే ముందుంటోంది. తాజాగా చైన్నైలో ఓ పైవేట్ మెడికల్ నిర్వహించిన వార్షికోత్సవానికి తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో కలిసి శ్రీలీలగెస్ట్‌గా హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.






# ప్రియదర్శితో.. ఇంద్రగంటి


'జెంటిల్ మన్', 'సమ్మోహనం' తరువాత దర్శకుడు ఇంద్రగంటి మోహన కృష్ణ, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ ముచ్చటగా మూడోసారి ప్రియదర్శితో సినిమా చెయ్యడానికి పూనుకున్నారు. ఈ సినిమా లాంఛనంగా ప్రారంభం అయింది. తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయిక. ఇంద్రగంటి మోహన్ కృష్ణ తనకంటూ దర్శకుడిగా ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్నారు. సరిగ్గా 20 ఏళ్ల క్రితం 'గ్రహణం' అనే ఒక సినిమా తీసినప్పుడే అతని అభిరుచి, అతనికి సినిమా పట్ల వున్న మక్కువ, అతని సాహిత్య నేపథ్యం ఇవ్వన్నీ అర్థం అవుతాయి. నానిని నటుడిగా పరిచయం చేస్తూ ఇంద్రగంటి 2006లో తీసిన 'అష్ట చెమ్మ' మొదటి ఘన విజయం దర్శకుడిగా. ఆ తరువాత తీసిన 'గోల్కొండ హై స్కూల్', 'అంతకు మించి ఆ తరువాత' సినిమాలో విజయం సాధించటమే కాకుండా, ఇంద్రగంటిని ఒక ప్రత్యేక దర్శకుడిగా పేరు తీసుకొచ్చాయి. ఇంద్రగంటి ఏ సినిమా చేసినా అది చాలా క్లీన్ గా వుంది సకుటుంబంగా చూసే విధంగా ఉంటుంది. 'అమీ తుమీ', 'సమ్మోహనం' కూడా విజయం సాధించి ఇంద్రగంటి మంచి పేరు తీసుకొచ్చాయి. అయితే ఇంద్రగంటి చివరి రెండు సినిమాలు 'వి' (2020), 'ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి' (2022) బాక్స్ ఆఫీస్ దగ్గర అంతగా విజయం సాధించలేదు. ఇంద్రగంటి పెన్నుకు కొంచెం పదును తప్పింది అనే వ్యాఖ్యలు కూడా వచ్చాయి. అయితే అవన్నీ తప్పు అని చెప్పడానికే ఇప్పుడు ఇంకో ప్రాజెక్ట్ కి శ్రీకారం చూట్టారు ఇంద్రగంటి. ఇంతకు ముందు ఇంద్రగంటి, నాని కాంబినేషన్ లో 'జెంటిల్ మన్' (2016), ఇంద్రగంటి, సుధీర్ బాబుతో 'సమ్మోహనం' (2018) లాంటి విజయవంతమైన సినిమాలు చేసిన సంస్థ శ్రీదేవి మూవీ ఈ సినిమాని కూడా నిర్మిస్తోంది. ఈ సందర్భంగా నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, ఇంద్రగంటి తో ముచ్చటగా మూడో సినిమా చేస్తున్నందుకు చాల సంతోషంగా ఉంది. 'బలగం' తో కథానాయకుడిగా ఎంతో పేరు తెచ్చుకున్న ప్రియదర్శికి ఇది యాప్ట్ స్జబెక్. కుటుంబ సభ్యులు అందరూ వీక్షించే విధంగా చక్కటి వినోదంతో పాటు మంచి భావోద్వేగాలకు కూడా అధిక ప్రాధాన్యం ఇచ్చామని చెపుతున్నారు.

# మరో పాట విడుదల..

విజయ్ దేవరకొండ, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న సినిమా 'ఫ్యామిలీ స్టార్'. దిల్ రాజు, శిరీష్ నిర్మాతలు. పరశురామ్ దర్శకుడు, కాగా గోపి సుందర్ ఈ సినిమాకి సంగీతం సమకూర్చారు. విజయ్, పరశు రామ్, గోపి సుందర్ ఇంతకు ముందు 'గీత గోవిందం' సినిమాకి పని చేశారు, ఇప్పుడు మళ్ళీ ఆ ముగ్గురూ ఈ 'ఫ్యామిలీ స్టార్' కి చేతులు కలిపారు. ఇంతకు ముందు సినిమా సంగీతపరంగా పెద్ద విజయం సాధించటమే కాకుండా, సినిమా కూడా విజయ్ కెరీర్ లో బెస్ట్ సినిమాగా సాధించింది, ఇప్పుడు ఈ 'ఫ్యామిలీ స్టార్' కూడా అంతకన్నా పెద్ద విజయం సాధిస్తుందని అనుకుంటున్నారు. ఈరోజు 'మధురం కదా' అనే ఒక లిరికల్ పాటని విడుదల చేశారు. శ్రీమణి రచించిన ఈ పాటని శ్రేయ ఘోషల్ పాడారు. ఈ సినిమా ఏప్రిల్ 5న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రచారాలు మొదలెట్టారు, అందులో భాగంగానే ఇంతకుముందు రెండు పాటలను విడుదల చేశారు, ఇది ఇప్పుడు మూడవ పాట. విజయ్ దేవరకొండ ఈ 'ఫ్యామిలీ స్టార్' సినిమాతో మళ్ళీ ప్రాభవంలోకి వస్తారని అతని అభిమానులు ఎదురు చూస్తున్నారు.





# తాప్సీ రహస్య వివాహం



సౌత్, నార్త్ ఇండస్ట్రీలో తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు సొట్టబుగ్గల సుందరి తాప్సీ పన్ను బాలీవుడ్‌లో కథానాయిక ప్రాధాన్యం ఉన్న పాత్రలకు ముందు వరుసలో ఉంటుంది. తెర బయట సైతం ధైర్యంగా తన అభిప్రాయాన్ని వ్యక్త పరుస్తుంటుందన్న పేరుంది ఆమెకు. కాగా, తాజాగా ఈ పంజాబీ భామ పెళ్లి చేసుకున్నట్లు తెలుస్తోంది. తన లాంగ్‌టైమ్ బాయ్‌ఫ్రెండ్, డెన్మార్క్ బ్యాడ్మింటన్ ఆటగాడు మాథియాస్ బో ను రహస్యంగా పెళ్లాడినట్లు సమాచారం. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో ఈ ప్రేమ జంట వివాహబంధంతో ఒక్కటైనట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. మార్చి 20న ప్రీ వెడ్డింగ్ వేడుకలు జరిగినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అత్యంత సన్నిహితులు, బంధుమిత్రులు మాత్రమే వీరి వివాహానికి హాజరైనట్లు సమాచారం. త్వరలో ముంబైలో తమ స్నేహితులకు గ్రాండ్‌గా పార్టీ ఇవ్వనున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తాప్సీకి అత్యంత సన్నిహితులు షేర్ చేసిన ఫొటోలు వీరి పెళ్లి వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. తాప్సీ బెస్ట్ ఫ్రెండ్, ప్రొడ్యూసర్ కనిక, బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ వివాహానికి హాజరైనట్లు తెలుస్తోంది. వారు షేర్ చేసిన కొన్ని ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పెళ్లి విషయంపై తాప్సీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కాగా, మాథియాస్ బోతో తన ప్రేమ గురించి తాప్సీ ఇటీవలే బయట పెట్టిన విషయం తెలిసిందే.

# నిత్య దర్శనీయస్థలం.. శ్రీ చంద్రగిరి చెన్న కేశవస్వామి ఆలయం..





- గడ్డం కేశవమూర్తి

**పచ్చని చెట్లు...**
**ఎత్తైన గుట్టలు ప్రత్యేక ఆకర్షణ**
**కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు**
**15 రోజుల పాటు ప్రత్యేక పూజలు.. వేలాదిగా తరలి రానున్న భక్తులు**

**అది ఒక సుందరప్రదేశం.. భక్తజన కోటికి ఆరాధ్యదైవం..విశ్వాసపరులందరికీ నిత్యదర్శనీయ స్థలం.. ఎటుచూసినా పచ్చని చెట్లు... ఎత్తైన గుట్టలు.. కొండలపై పెద్ద కొలను.. అక్కడక్కడ చిన్న గుళ్లు, గోపురాలు, నీటి గుండాలు.. దానిని ఆనుకొని దేవాలయం.. అదే శ్రీ చంద్రగిరి చెన్న కేశవస్వామి క్షేత్రం. 'గట్ల' మీది తీర్థంగా ఖ్యాతిగడించిన ఈ ఆలయం సహజసిద్ధమైన ఏడు కొలనులు, పచ్చని వృక్షాలతో కనులకింపై భక్తులను పరవశింపజేస్తుంది. కాకతీయులగడ్డ ఏకశిల నగరానికి 20 కిలో మీటర్ల దూరాన వెలసిన ఈ మహిమాన్విత క్షేత్రం.. తిరుమల, యాదాద్రి తరహాలో కొండపై కొలువై ఉన్నారు. ప్రతి సంవత్సరం పాల్గుణ మాసంలో వేలాదిమంది భక్తులతో కిటకిటలాడే ఈ ఆలయానికి చారిత్రక విశిష్టత ఎంతో ఉంది.**

-వరంగల్ వాయిస్, వరంగల్

భక్తజన బాంధవుడు.. అనాథ రక్షకుడైన శ్రీ మన్నారాయణుడు.. ద్వాపర యుగంలో శ్రీ చెన్నకేశవ స్వామి రూపంలో చంద్రగిరి గుట్టపై కొలువుదీరారు. మొసలితో పట్టుబడిన గజేంద్రున్ని రక్షించడం కోసం భూలోకం వచ్చిన శ్రీమన్నారాయణుడు మొసలిని వదించి ఇక్కడ ప్రకృతి శోభకు పరవశించి చెన్న కేశవ స్వామిగా గుట్టపై వెలిసినట్లు చరిత్రకారులు తెలుపుతున్నారు. ఇక్కడ స్వామివారు తన శంకు చక్రాలను అపసవ్యంగా ధరించి ఉండటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూర్వకాలంలో రేచర్ల రాజవంశస్థులు మాచర్ల నుంచి వచ్చి వారి ఇలవేల్పు అయిన శ్రీ చంద్రగిరి చెన్నకేశవ స్వామి పరిసర ప్రాంతాలను వారి ఆధీనంలోకి తీసుకొని 'చంద్రగిరి పరిగణా' పేరిట పరిపాలన కొనసాగించారు. చంద్రగిరి గుట్టపై పటిష్టమైన ప్రాకారాలను గుళ్లు, గోపురాలను, తటాకాలను నిర్మించారు. చంద్రగిరి కొండపై కొలువుదీరిన ఈ ఆలయంలో పాల్గుణ శుద్ధ పౌర్ణమి (హెూళి) రోజున చెన్న కేశవస్వామి కల్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఉగాదికి ముందు 15 రోజుల పాటు, నిత్యపూజలు, సహస్ర నామార్చనలు జరుగుతాయి. ప్రతి యేటా వేలాదిమంది భక్తులు ఈ కొండ పైకి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే స్వామి వారి సన్నిధిలో భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని మొక్కులు తీర్చుకుంటారు.

### చంద్రగిరి గుట్టల్లో..

హనుమకొండ జిల్లా దామెర మండలం కొగిలవాయి గ్రామ పరిధిలోని చంద్రగిరి కొండల్లో వెలిసిన శ్రీ చెన్నకేశవస్వామిని ఈ ప్రాంత ప్రజలే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాలకుచెందిన వారుకూడా ఇలవేల్పుగా కొలుస్తారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా ప్రణతులందుకునే చెన్న కేశవస్వామి పిలిస్తే పలికే దేవుడిగా పేరు పొందారు. ఈ చంద్రగిరిలో వెలసిన శ్రీ చెన్నకేశవస్వామిని దర్శించుకునేందుకు ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారు. చెన్నకేశవస్వామి జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలతో పాటు, ఇతర రాష్ట్రాల భక్తులూ దర్శించుకోవడానికి వస్తారు. గుట్టపైన భక్తులు ఒక రోజు గడిపి తిరుగు ప్రయాణం కడతారు. తమ పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉండాలని దేవున్ని కొలుస్తారు. ఇక్కడ ఉన్న చాకలి బండపై నూనె పోసి ఆ నూనెను చిన్నారుల తలపై రాసి తృప్తి పడుతుంటారు. ఈ పుణ్యక్షేత్రం చరిత్ర జన బాహుళ్యంగా ప్రసిద్ధిచెందింది. ఈ చంద్రగిరి గజేంద్రమోక్షం జరిగిన స్థలంగా ప్రసిద్ధి కెక్కింది. చంద్రగిరి గుట్టల్లో ఉన్న కొలనులో నీరు తాగటానికి వెళ్లిన గజేంద్రుడు, మొసలి బారిన పడడంతో వైకుంఠంలో ఉన్న శ్రీ మహావిష్ణువును వేడుకున్నాడు. వైకుంఠంలో కొలువుదీరిన శ్రీమన్నారాయణుడు వచ్చి శిలపై నిలిచి మొసలి బారి నుంచి గజేంద్రుడిని రక్షించాడు. ఆ శిల రెండుగా విడిపోయి అందులో శ్రీ చెన్న కేశవస్వామి అవతరించాడని స్థల పురాణం చెబుతోంది. గుట్టలపై సహజసిద్ధంగా ఏర్పడిన ఏడు నీటి గుండాలు ఇక్కడికి వచ్చే భక్తుల సేద తీరుస్తాయి. దేవుడి గుండం, చాకలి గుండం, బీరెల్లి గుండం, మునిగుండం ఇందులో ముఖ్యమైనవి. చంద్రగిరి పుష్కరణిలో స్నాన మాచరిస్తే పాపాలు పోతాయని భక్తుల విశ్వాసం.

### రేచర్ల రాజుల రాజధాని..

దేవాలయ మూల మండపం కాకతీయ రాజులకు పూర్వం చంద్రగిరి రాజ్యాన్ని రాజధానిగా చేసుకొని పాలించిన 'రేచర్ల రాజులు' నిర్మించినట్లు చెబుతారు. ఈ విశాలమైన కొండలపై అక్కడక్కడ రాతి కట్టడాలు ఉన్నాయి. అలాగే రాళ్ల మధ్యన ఉన్న నిలువెత్తు కాలభైరవ విగ్రహాలు జాతర సమయంలో పూజలందుకుంటాయి. కొండపైన ఆలయ ముఖమండపాన్ని 150 సంవత్సరాల క్రితం మల్లారెడ్డిపల్లి దేశాయ్ పెసరు వెంకట్ రెడ్డి నిర్మించడంతో ఆగమనశాస్త్రం ప్రకారం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కొండలపైన చంద్రగిరి పట్టణం ఉండేదని చారిత్రక ఆధారాలున్నాయి. రేచర్ల రాజ వంశస్థులు నిర్మించిన ఆంజనేయుని గుడి, చెన్నకేశవస్వామి ఆలయంలో జాతర సమయంలో పూజలు జరుగుతాయి. ఇక్కడి చంద్రగిరి రాజులు శత్రు రాజులతో తలపడి ఓడిపోయినప్పుడు రాజకుటుంబం ప్రాణాలతో బయటపడేందుకు ఏర్పాటు చేసిన రహస్య సొరంగం ఇప్పటికీ కనిపిస్తుంది. గుట్టలపైన రాజులు నిర్మించిన కోట గోడలు శిథిలమై పోవడంతో ప్రస్తుతం ఆనవాళ్లు మాత్రమే మిగిలాయి. అప్పుడు నిర్మించిన రాతి కట్టడాలను కోటగోడలను విదేశీ యాత్రికులు సైతం సందర్శిస్తుంటారు.

### రహదారులు అనేకం..

రేచర్ల వంశస్థులతో పాటు, కాకతీయ ప్రభువులు పూజించిన శ్రీ చెన్నకేశవస్వామిని దర్శించుకోవడానికి అనేక మార్గాలు ఉన్నాయి. పులుకుర్తి, సింగరాజుపల్లి, కొగిలివాయి, గ్రామాల నుంచి భక్తులు గుట్టపైకెళ్లి స్వామి వారిని దర్శించుకుంటారు. కోగిలవాయి గ్రామం నుంచి కొండ కింది వరకు రోడ్డు వేశారు. అలాగే కొండ కింది నుంచి పై వరకు తాత్కాలిక రోడ్డు నిర్మించారు. విద్యుత్ సౌకర్యంతో పాటుగా, మంచినీటి కోసం బోర్లు వేశారు. భక్తుల కోర్కెలు తీర్చే శ్రీ చెన్న కేశవస్వామి జాతర ప్రతీయేటా పాల్గుణ శుద్ధ త్రయోదశి నుంచి బహుళ త్రయోదశి వరకు జరుగుతుంది. పాల్గుణ శుద్ధ పౌర్ణమి రోజు చెన్నకేశవ స్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఆ రోజు అధిక సంఖ్యలో భక్తులు కల్యాణోత్సవంలో పాల్గొంటారు. ఈ జాతర జరిగే 15 రోజులు 'చంద్రగిరి' కోలాహలంగా ఉంటుంది. భక్తులు ఇక్కడ పవిత్ర కోనేరులో స్నానం ఆచరించి పునీతులవుతారు. రేచర్ల రాజుల కాలంలో అడపాదడపా నిర్మించిన మెట్లే తప్పా.. భక్తుల సౌకర్యార్థం ఎలాంటి అభివృద్ధి చర్యలను ప్రభుత్వం చేపట్టలేదు. ఈ క్షేత్రానికి మెట్లదారి సరిగా లేకపోవడంతో ప్రతి సంవత్సరం భక్తులు అవస్థలు పడుతున్నారు. గుళ్లు, గోపురాలు, తటాకాలను విస్తృతపరచాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర దేవాదాయ పర్యాటక శాఖలు భక్తుల కోసం కనీస వసతి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది.

### ఘనంగా బ్రహ్మోత్సవాలు..


ఆలయంలో పాల్గుణ శుద్ధ పౌర్ణమి (హెూళి) పర్వదినానికి రెండు రోజుల ముందు చెన్న కేశవస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. పౌర్ణమి రోజు మార్చి 25, 2024న వేలాదిగా తరలి వచ్చిన భక్తుల సమక్షంలో స్వామి వారి కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రతి రోజు నత్యార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉదయం 7 నుంచి రాత్రి 7 గంటలవ రకు నిత్య పూజా కార్యక్రమాలతోపాటు అభిషేకాలు, సహస్రనామార్చనలు నిర్వహిస్తున్నారు. ఏప్రిల్ 7, 2024 ఆదివారం రాత్రి 8గంటలకు స్వామివారు తిరిగి గుట్టమీది నుంచి గ్రామ దేవాలయ ప్రవేశం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎడ్ల బండ్ల తిరుగు కార్యక్రమం కన్నుల పండువగా సాగుతుంది. ఏప్రిల్ 9, 2024 బుధవారం రాత్రి 8 గంటలకు గ్రామ దేవాలయంలో స్వామి వారి నాగబెల్లి కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

### దర్శించుకున్న ఎమ్మెల్యే..

భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న చంద్రగిరి చెన్నకేశవస్వామిని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు కార్యకర్తలు, అభిమానులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.











# నేత్రపర్వంగా రథోత్సవం

## పరవశించిన కొడవటంచ లక్ష్మీనారసింహుడు

### భజనలు, కీర్తనల మధ్య కదిలిన స్వామి వారి రథం

### మొక్కులు చెల్లించుకున్న భక్తులు

### రేపటితో ముగియనున్న జాతర



**వరంగల్ వాయిస్, రేగొండ :** ఉమ్మడి రేగొండ మండలంలో కొంగుబంగారమై వెలిసిన సుప్రసిద్ధ కొడవటంచలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు ఘనంగా జాతర నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం నిత్య నిధి ఆరాధన, హోమ బలిహరణములు, మధ్యాహ్నం మహా పూర్ణాహుతి, సాయంత్రం బోనాలు తిరుగడంతో కోలాహలం నెలకొంది. భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటున్నారు. సాయంత్రం పెద్ద రథోత్సవంలో ఎడ్లబండ్లతో పాటు, ప్రభబండ్లు, ఇతర వాహనాలతో జాతర కిక్కిరిసిపోయింది. ప్రభబండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతర సందర్భంగా లక్ష్మీనరసింహస్వామికి జోగయ్య పల్లి వాస్తవ్యులు కనుకుంట్ల వారి కుటుంబం నుంచి స్వామివారి పాదాలను ప్రత్యేక రథంలో డప్పుచప్పుల మధ్య ఆలయానికి తీసుకొచ్చారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద రథంపై ప్రత్యేక అలంకరణ చేసి స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని అలంకరించి ఆలయ పురవీధుల గుండా డప్పు చప్పుల ఆలయ పూజారుల మంత్రోచ్చారణల నడుమ ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి పెద్ద రథాన్ని లాగేందుకు భక్తులు పోటా పోటీపడ్డారు. జాతర ఆవరణలో భక్తుల గోవింద నామస్మరణంతో మారుమోగింది. గోవిందా గోవిందా అంటూ భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. బోనాలు ఎత్తుకొని దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా శ్రద్ధగా పాల్గొన్నారు. తదుపరి భక్తులకు అర్చకులు తీర్థప్రసాదాలు ఆశీర్వాచనాలు అందజేశారు.

### రథాన్ని లాగిన ఎమ్మెల్యే గండ్ర..

స్వామి రథోత్సవం రాత్రి 8గంటలకు ప్రారంభం కాగా ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గణపురం జడ్పీటీసీ గండ్ర పద్మ దంపతులు కలిసి రథన్ని లాగి ప్రారంభించారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులు గోవిందనామస్మరణ చేస్తూ అర్చకుల మంత్రోచ్చారణాల నడుమ స్వామి వారి రథాన్ని ముందుకు సాగిస్తూ భక్తులు పరవశు లయ్యారు. రథానికి ఇరువైపులా మహిళల కోలాటాలతో ఆకట్టుకున్నాయి.

### జోగయ్యపల్లి నుంచి పల్లకి సేవ..

జోగయ్య పల్లికి చెందిన కనుకుంట్ల దేవేందర్ రావు, విజయ్ కుమార్ వారి కుటుంబ సభ్యులతో వారి ఇంటి నుంచి ప్రత్యేక పల్లకీ సేవలో స్వామివారి ఉత్సవ విగ్రహాలను డప్పులచప్పులతో ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. ఆల యానికి చేరుకున్న స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఆలయ అర్చకులు డోలాయమానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇక జాతరలో ప్రభ బండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఏనుగ, గుర్రపు ఆకారంలో ప్రభ బండ్లను ప్రత్యేక అలంకరణ చేసి ఎడ్లబండ్లతో జాతరకు చేరుకున్నారు. జోగయ్య పల్లి గ్రామం నుంచి వచ్చిన ప్రభ బండితో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులతో జాతరకు తరలి వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకుని విందు భోజనాలు చేశారు.

### భక్తులకు మజ్జిగ పంపిణీ..

మానవ సేవే మాధవ సేవ అని నమ్మేవారు ముందుంటారు. ఈ సందర్భంగా కొడవటంచ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జాతరకు వచ్చే భక్తులకు ప్రముఖ వ్యాపారవేత్త ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. భక్తుల దాహార్తిని తీర్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులకు మజ్జిగ పంపిణీ అందజేసి వారి దాహార్తి తీర్చడం తనకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఇలా సేవ చేయడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకామంచి కార్యక్రమాలతో ముందుకు వెళ్తానని సంపత్ రావు తెలిపారు.

### భక్తులకు సకల సౌకర్యాలు..

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఈవో బిల్ల శ్రీనివాస్, ఫెస్టివల్ కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి సకల ఏర్పాట్లు చేశారు. జాతరలో ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో నీటి కొరత లేకుండా ఇరవై నాలుగు గంటలు నీటీని సరఫరా చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్తను ఎప్పటికప్పుడు సిబ్బందితో తొలగించారు. తలనీలాలు సమర్పించే వారికి అధికారులు స్నానాలు చేయడానికి నల్లాలు ఏర్పాటు చేశారు. రేగొండ పిహెచ్సి డాక్టర్ హిమబిందు ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఇద్దరు వైద్యులు, సిబ్బందితో అందుబాటులో ఉన్నారు. భూపాలపల్లి నుంచి వచ్చిన వాలెంటర్లు సేవలు అందించారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ కారే ఆదేశాల మేరకు డిఎస్పి సంపత్ రావు భద్రతా ఏర్పాట్లను నిరంతరం పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చిట్యాల సిఐ మల్లేష్ ఆధ్వర్యంలో చిట్యాల టేకుమట్ల, మొగుళ్లపల్లి, రేగొండ, గణపురం, ఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కలిసి బందోబస్తు నిర్వహించారు.







# కొమ్మాలలో బీజేపీ బండ్లు..



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండ్లను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రారంభించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన శ్రీ కొమ్మాల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా.. నియోజకవర్గ ప్రజలకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు ఉండాలన్న లక్ష్యంతో ప్రభ బండ్లను ఏర్పాటు చేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహా రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కంబంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో - కన్వీనర్ కట్ల రాంచంద్రా రెడ్డి, పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు, పట్టణ కౌన్సిలర్స్, మండల అధ్యక్షులు ఆబోతు రాజు, గంగిడి మహేందర్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, నేదురు రాజేందర్, సొంటిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సంగెపు శంకర్, మండల ఇంచార్జ్ లు, బీజేవైఎం అధ్యక్షులు, మహిళా మోర్చా, నియోజకవర్గ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# 7,149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## ఎన్నికల సందర్భంగా ప్రత్యేక చర్యలు

## యాసంగి నేపథ్యంలో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్



**వరంలల్ వాయిస్, వరంగల్ :** యాసంగి 2023-24 ధాన్యాన్ని ప్రణాళిక బద్ధంగా మద్దతు ధరపై కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎం హైదరాబాద్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో తాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో వరి కోతల ఆదారంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని సీఎస్ ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందనన్నారు. అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ప్రారంభోత్సవం చేయాలన్నారు. ఎక్కడ ఎటువంటి ప్రజాప్రతినిధులు పాల్గొనవద్దని సూచించారు. యాసంగి పంట కోసం రాష్ట్ర వ్యాప్తంగా 7,149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందనన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు.

### పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి..

త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సంబంధిత అధికారులతో కలిసి ఎన్ఐసీ వారు రూపోందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్ లైన్ లో పోలింగ్ సిబ్బంది మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 106 వరంగల్ తూర్పు, 107 వర్ధన్నపేట, 103 నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 809 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 4,338 మందిని మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు. అందులో 1,072 మంది ప్రిసైడింగ్ అధికారులు, 1,082 మంది సహాయ ప్రిసైడింగ్ అధికారులు, 2,184 మంది ఇతర పోలింగ్ అధికారులున్నారు. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం 25శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ర్యాండమైజేషన్ ద్వారా నియమించిన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డీఈఓ, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ ఓ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, ఎన్ఐసీ అధికారి అప్పి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com